దక్షిణ ఇండియా సంఘము (CSI) కర్ణాటక సెంట్రల్ అధ్యక్షమండలం.

<u>వైకల్యత: సంరక్షణ మరియు గౌరవము.</u>

ఆరాధనకు పిలుపు

నాయకుడు: హృదయాంతరంగమును సృజించినవాడవు నీవే, నా తల్లి గర్భమందు నన్నురూపించితివి.

సంఘము: నీ క్రియలు ఆశ్చర్యకరములు, నేను విచిత్రముగా మరియు ఆశ్చర్యరీతిన నిర్మింపబడినవాడను. అది నాకు బాగుగా తెలిసేయున్నది, అందును బట్టి నిన్ను స్తుతించుచున్నాము.

నాయకుడు: రహస్య స్థలమందు నేను నిర్మింపబడినపుడు నా రూపము నీకు మరుగైయుండలేదు.

సంఘము: నీ క్రియలు ఆశ్చర్యకరములు, నేను విచిత్రముగా మరియు ఆశ్చర్యరీతిన నిర్మింపబడినవాడను. అది నాకు బాగుగా తెలిసేయున్నది, అందును బట్టి నిన్ను స్తుతించుచున్నాము..

నాయకుడు: భూమి యొక్క అగాధ స్థలములలో నీవు నన్ను పొందుపర్చుచున్నప్పుడు, నీ కన్నులు పిండమైయున్న నా శరీరమును చూచియున్నవి.

సంఘము: నీ క్రియలు ఆశ్చర్యకరములు, నేను విచిత్రముగా మరియు ఆశ్చర్యరీతిన నిర్మింపబడినవాడను. అది నాకు బాగుగా తెలిసేయున్నది, అందును బట్టి నిన్ను స్తుతించుచున్నాము.

నాయకుడు: త్రిత్వ దేవుని నామమందు మనము మన ఆరాధన ప్రారంభించుచుండగా సృష్టికర్తయైన దేవునికి సకల స్తుతి, మహిమ కలుగును గాక.

ప్రారంభ కీర్తన.

కృతజ్ఞత స్తుతి ప్రార్ధన

నాయకుడు: మా దేవా, ఆశీర్వాదమునకు కారకుడవైన ప్రభువా, నీ చిత్తమైన నీ ప్రేమను నెరవేర్చుదవు యని విశ్వసిస్తూ నిన్ను స్తుతించుచూ నీకు కృతజ్ఞతలులు చెల్లించుచున్నాము. నీ కృప నిరంతరము నూతనముగా నుండునట్లు మాకు అనుగ్రహింపనిమ్ము.

సంఘము: ఓ దేవా, నీ ఆలోచనలు ఎంతో ప్రశస్తమైనవి. అవి ఎంతో విస్తృతమైనవి.

నాయకుడు: ఓ దేవా, ఆశీర్వాదమునకు కారకుడవైన మా ప్రభువా, యోనాతాను కుమారుడైన మెఫీబోషెతును దావీదు రాజు సహవాసము నందు చేర్చుకున్నట్లు నీవును మమ్మును చేర్చుకుందువని ప్రేమనిండిన నీ సహవాసము నందు మేము విశ్వసించుచున్నాము.

సంఘము: ఓ దేవా, నీ తలంపులు ఎంతో ప్రశస్తమైనవి, వాటి విస్తృతి ఎంతో గంబీరమైనవి.

నాయకుడు: ఓ దేవా, ఆశీర్వాదముకు కారకుడవైన మా ప్రభువా, గ్రుడ్డి మరియు కుంటివారు దేవాలయము యొద్ద యేసును దర్శించగా వారిని స్వస్థపరిచెను గదా, నీ గౌరవ అంగీకారమునందు మేము నిరీక్షణగలవారమై యున్నాము. ఆమెన్ .

పాపపు ఒప్పుకోలునకు పిలుపు

నాయకుడు: వారికి నోరు ఎవరు ఇచ్చిరి? వారిని మూగ మరియు చెవిటి వారుగా ఎవరు చేసిరి? వారిని గ్రుడ్డివారినిగా మరియు దృష్టిగలవారిగా ఎవరు చేసిరి? ప్రభువగు నేనేయని పలికితివి గదా! నీ స్వరూపము ఈ విశాలమంతయు వ్యాపించినది మరియు మానవనేత్రములు చూడ శక్యము కాదు. దేవుని ప్రత్యక్షత యను వాస్తవికతను తెలుసుకొనక, భౌతిక, మానసిక, భావోద్రేక, జ్ఞాపరమైన సవాళ్ళను ఎదుర్కొను వారిని నీవు ఆశీర్వదించినావని గ్రహింపక, మా స్వంత దురభిప్రాయములు బట్టియు, తొందరపాటుతో కూడిన నిర్ణయమును బట్టియు వారికి తీర్పు తీర్చియుంటిమి. కాబట్టి, దేవుని స్వరూపము యొక్క భిన్నత్వమును గ్రహించుచూ మన తప్పిదములను బట్టి దేవుని క్షమాపణ వేడుకొందుము.

సంఘము: ఓ దేవా, నీవు నన్ను పరిశోధించియున్నావు మరియు మమ్మును యెరిగియున్నావు. భౌతికగా మరియు మానసికముగా శ్రమపడిచున్నవారిని తోటి మానవులుగా కాక తక్కువగా ఎంచుటకు పూనికొనినపుడు మా ఆలోచనలు నీకు తెలిసేయున్నవి. ఓ దేవా, మమ్మును మన్నించుము. పరిపూర్ణత లేనివారు అని యెంచి వారిని పరిహసించి, త్రోసివేసినపుడు మా క్రియలు నీకు తెలిసేయున్నవి: ఓ దేవా, మమ్మును మన్నించుము. ప్రత్యేక అవసరతలలో నున్నవారిని సమాజమునకు మరియు కుటుంబమునకు భారమనియు, శాపకారకులనియు మరియు అనారోగ్య కారకులనియు ఎంచిన మా మనోభావము నీకు తెలిసేయున్నది. ఓ దేవా, మమ్మును మన్నించుము .

అందరు: దేవా, నీ యెడల భయభక్తులు కలిగియున్నాము, మేము అంగవైకల్యముగల వారికి ప్రతికూలముగా మారక, వారిని గౌరవ, మర్యాదలతో సత్కరించుటకు వారధిగానుండునట్లు అనుకూల పర్చమని నీ సహాయము అర్థించుచున్నాము. ఆమెన్.

ఆదరణ కలిగించు పలుకులు వినుడి:

- యెహోవా కృపగలవాడు ఆయన వాత్సల్యత యెడతెగక నిలుచునది గనుక మనము నిర్మూలము కాకున్నవారము. విలాపవాక్యములు 3:22.
- కాబట్టి వడలిన చేతులను సడలిన మోకాళ్లను బలపరచుడి. మరియు కుంటికాలు బెణకక బాగుపడు నిమిత్తము మీ పాదములకు మార్గములను సరాళము చేసికొనుడి. హెబ్రీ 12: 12-13.
- అందుకు నా కృప నీకు చాలును, బలహీనతయందు నాశక్తి పరిపూర్ణమగుచున్నదని ఆయన నాతో చెప్పెను. కాగా క్రీస్తు శక్తి నామీద నిలిచియుండు నిమిత్తము, విశేషముగా నా బలహీనతలయందె బహు సంతోషముగా అతిశయపడుదును. II కొరింథీ: 12:9-10.

పాప క్షమాపణ ప్రకటన.

సర్వశక్తి గలిగిన దేవుడు, నిరీక్షణాసాధనములుగా నడుచుటకు మనకు నూతన మార్గములు అనుగ్రహించును గాక, దేవుని పూర్ణ స్వరూపమును అంగీకరించు సమ్మతిగల హృదయమును మనకనుగ్రహించును గాక. మన జీవితముల యందు దేవుని చిత్తమును నెరవేర్చుటకు మనకు శక్తి ననుగ్రహించును గాక. ఆమెన్.

సంగ్రహ ప్రార్థన :

ఓ ప్రభువా, మా దేవా, ప్రతి విధమైన వ్యాధిని నీ కుమారుడైన యేసుక్రీస్తు స్వస్థపరచెనుగదా! నీ ఆత్మ శక్తితో మానసిక సంఘర్షణలతో, శరీర అంగవైకల్యములతో బాధపడువారికి బలమును, ఇతర సమస్యలతో ఛిద్రము చేయబడిన వారి జీవితములను లేవనెత్తి శాంతి, సమాధానములు దయచేయుము. శరీర దౌర్బల్యం గలవారికి ఈ లోకములో గౌరవము, విలువగల జీవితములుగా చేసి వారిని అంగీకరించునట్లు చేయు నీతోను, పరిశుదాత్మతోను ఇప్పుడును, ఎల్లప్పుడును జీవించుచు యేలుచుండు ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా వేడుకొనుచున్నాము. ఆమెన్.

బైబిలు పాఠములు. పాత నిబంధన: II సమూయేలు 9:1-13

ఉత్తర ప్రత్యుత్తరముల పాఠము: కీర్తనలు 146

పత్రిక పాఠము : అపొస్తలుల కార్యములు 9:32-35

సువార్త పాఠము : పరి. మార్కు 3:1-6

ప్రసంగం.

విశ్వాస ప్రమాణము.

ప్రకటనలు.

విజ్ఞాపన ప్రార్థనలు.

నాయకుడు: దయగల మా ప్రభువా, బలహీనత సమయముల యందు నీ శక్తిలో యున్న ఆ సౌందర్యమునకు సాక్షులుగానుంటిమి: ప్రత్యేకముగా, భౌతిక సవాళ్లు ఎదుర్కొంటూ అనేకులను బలపరచి, మా సమాజమునకు స్వస్థత, నిరీక్షణ సాధనముగా యున్న "చక్రాల కుర్చీ వైద్యురాలు" గా పిలువబడిన డా. మేరీ వర్గీస్ యొక్క సేవను, పరిచర్యను జ్ఞాపకము చేసుకొనుచున్నాము.

సంఘము: ప్రభువా, మూగవారు మాట్లాడునట్లు, అశక్తులు బాగుపడునట్లును, గ్రుడ్డివారు చూచునట్లును, కుంటివారు నడుచునట్లును, మేము చూచుటకు మాకు సహాయము చేయుము.

నాయకుడు : ప్రభువా, నీ దయయందు, "అవయవ రహిత జీవితము" యను సంస్థను స్థాపించి, తన ఉత్తేజపూరిత మాటలు చేత ప్రపంచమును పురిగొల్పుతున్న "జాన్ వుజిసీ" యొక్క జీవితమును ఆలోచన చేయుచుండగా, విపత్కర సమయములో జీవించుటకు నీ లోతైన జ్ఞానమును పొందితిమి.

సంఘము: ప్రభువా, మూగవారు మాట్లాడునట్లు, అశక్తులు బాగుపడునట్లును, గ్రుడ్డివారు చూచునట్లును, కుంటివారు నడుచునట్లును, మేము చూచుటకు మాకు సహాయము చేయుము.

నాయకుడు: ప్రభువా, నీ దయయందు, ప్రత్యేక అవసరతలు గల మరియు అంగవైకల్యములతో యున్న పిల్లలు గల బాధ్యతాయుత తల్లిదండ్రుల దుర్భర జీవితమును దర్శించగా, మానవత్వం యొక్క గొప్పదనమును గుర్తించితిమి. తమ బిడ్డల జీవితమును గౌరవముగాను మరియు ఘనమైనదిగాను రూపించుచున్న తల్లిదండ్రుల యొక్క సమర్పణతో కూడిన సేవను గుర్తించితిమి.

సంఘము: ప్రభువా, మూగవారు మాట్లాడునట్లు, అశక్తులు బాగుపడునట్లును, గ్రుడ్డివారు చూచునట్లును, కుంటివారు నడుచునట్లును, మేము చూచుటకు మాకు సహాయము చేయుము.

నాయకుడు : మా కర్ణాటక సెంట్రల్ అధ్యక్షామండలములో నున్న "అర్పణ" అను ప్రత్యేక పాఠశాల 38 సంవత్సరములుగా శిక్షణ ద్వారా, భోధన ద్వారా, విలువలతో కూడిన విద్యను అందిస్తూ క్రీస్తుప్రేమను చాటుచున్న "అర్పణ" యొక్క భాద్యతను మరియు సమర్పణను గమనించినపుడు, నీ ప్రేమలోని దార్శనికతను పొందితిమి.

సంఘము: ప్రభువా, మూగవారు మాట్లాడునట్లు, అశక్తులు బాగుపడునట్లును, గ్రుడ్డివారు చూచునట్లును, కుంటివారు నడుచునట్లును, మేము చూచుటకు మాకు సహాయము చేయుము.

ప్రభువు నేర్పిన ప్రార్థన:

ముగింపు ప్రార్థన:

ఆశీర్వాదము:

ప్రతి ఒక్కరిని విశిష్ట ఉద్దేశముతో సృజించిన సర్వశక్తి గలిగిన దేవుని దీవెన, దేవుని చిత్తమును పరిపూర్ణము చేసిన యేసుక్రీస్తు యొక్క దీవెన, దేవుని దర్శనమును, కార్యమును కొనసాగించుచున్న పరిశుద్ధాత్ముని యొక్క దీవెన, ప్రేమించుటకును మరియు సమ్మతించుటకును సాధనములుగ మారుచున్న మనకందరకును తోడైయుండును గాక. ఆమెన్.